సొమ్ము పోగొట్టుకున్న బాధితుడికి నగదు అందజేస్తున్న సైబర్‌క్రైమ్ పోలీసులు

నగదు రికవరీ.. బాధితుడికి అందజేత

సిటీబ్యూరో, మార్చి 10(నమస్తే తెలంగాణ): డిజిటల్ అరెస్ట్‌తో పోగొట్టుకున్న నగదును రికవరీ చేసిన హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు సోమవారం బాధితుడికి అందజేశారు. హైదరాబాద్‌కు చెందిన 71 ఏళ్ల రిటైర్డ్ ఉద్యోగి నుంచి ఫెడెక్స్ కొరియర్ పేరు చెప్పి సైబర్ మోసగాళ్లు రూ.43 లక్షలు కాజేశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని బ్యాంక్ అధికారులతో మాట్లాడి ఆ ఖాతాలను ఫ్రీజ్ చేయించారు. ఆ తర్వాత అమౌంట్ వాపస్ కోసం కోర్టులో పిటీషన్ దాఖలు చేయాలంటూ బాధితుడికి సూచించారు. దీంతో 12వ ఏసీఎంఎం కోర్టు మెజిస్ట్రేట్ అనిత ఉత్తర్వుల ఆధారంగా సైబర్ క్రైమ్ పోలీసులు, సంబంధిత బ్యాంకులు బాధితుల ఖాతాకు సొమ్మును వాపసు చేశాయి. ఈ మేరకు బాధితుడికి రూ.36,50,000 అందించినట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసును పరిష్కరించడంలో ఇన్‌స్పెక్టర్ మధుసూదన్‌రావు, ఎస్ ఐలు మహిపాల్, వెంకటేశ్, హెడ్‌కానిస్టేబుల్ మహేశ్వర్‌రెడ్డి, కానిస్టేబుల్ వెంకటేశ్‌లు ప్రతిభకనబరిచారని సైబర్‌క్రైమ్ పోలీసు ఉన్నతాధికారులు తెలిపారు.

గ్రేటర్ @ 33 డిగ్రీలు

సిటీబ్యూరో, ఫిబ్రవరి 27 (నమస్తే తెలంగాణ): ఉదయం పాక్షిక మేఘాలు, పొగమంచు ప్రభావంతో గ్రేటర్‌లో ఉష్ణోగ్రతలు సాధారణంగా నమోదయ్యాయి. సోమవారం ఉదయం నుంచి రాత్రి వరకు నగరంలో గరిష్ఠం 33 , కనిష్ఠం 21 డిగ్రీలు, గాలిలో తేమ 44 శాతంగా నమోదైనట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు.

హోంగార్డులతో ఊడిగం!

కార్యాలయంలో ఊడిపిస్తున్న దుస్థితి..

పోలీసు శాఖలో ఇంకా కొనసాగుతున్న ఆర్డర్లీ వ్యవస్థ

తమకు కనీసం టాయిలెట్స్ కూడా లేవంటున్న ఉద్యోగినులు

గోషామహల్‌లోని హోంగార్డ్ కార్యాలయం ఊడుస్తున్న మహిళా హోంగార్డులు

సిటీబ్యూరో, మార్చి10(నమస్తే తెలంగాణ): వారంతా రిజర్వ్ హోంగార్డులు.. బందోబస్తు కోసం తరచుగా వీరి సేవలు ఉపయోగిస్తారు. మిగతా సమయంలో వారేం చేస్తారంటే ఆఫీసంతా ఊడ్చాలి.. ఇతర ఆఫీసర్ల ఇళ్లలో పని చేయాలి.. అంతేనా.. ఇంకే పని చెప్పినా మారుమాట్లాడకుండా చెప్పినట్లు చేయాలి. ఇంతకూ వీరంతా మహిళలే. తమ పరిస్థితేంటో అర్థం కాక, ఎవరికి చెప్పాలో తెలియక లోలోపల కుమిలిపోతున్నారు. గోషామహల్‌లోని హోంగార్డు ఆఫీసులో కనిపించిన దృశ్యాలివి. ఆఫీసు ఆవరణంతా ఊడ్చేస్తున్న మహిళా హోంగార్డులు అక్కడ చెత్తను తగులబెడ్తున్న దృశ్యాలు కనిపించాయి. ఇంతకూ వీరి డ్యూటేంటంటే రిజర్వ్‌లో ఉంటూ పోలీస్‌శాఖకు సంబంధించి ఎక్కడ అవసరమైతే అక్కడ బందోబస్త్ డ్యూటీకి వెళ్లడం. కానీ పేరుకే బందోబస్త్ కానీ.. వారి పట్ల ఆర్డర్లీ వ్యవస్థ కొనసాగుతున్నదనేది వాస్తవం. రిజర్వ్ హోంగార్డులు మొత్తం 40 మంది ఉన్నారు. ప్రతీరోజు ఉదయం ఎనిమిదిన్నరకు రోల్‌కాల్ నుంచి మొదలయ్యే వీరి డ్యూటీ సాయంత్రం ఐదున్నర వరకు ఉంటుంది. ఒక్కోరోజు అంతకంటే ఎక్కువ సమయం కూడా ఉండాల్సి వస్తుంది. ఇక వీక్లీ హాఫ్ కూడా తమపై అధికారి ఇష్టపకారమే తీసుకోవాలి. అస్వస్థతకు గురైనా ఆఫీసుకు రావలసిందే. రాకపోతే జీతం కట్ చేస్తారు. తమ బాధలు ఎవరికైనా చెప్పుకుంటే పనిష్‌మెంట్‌తో పాటు ఆఫీసులో తమను మనుషుల లాగా కాకుండా చాలా దారుణంగా చూస్తున్నారంటూ ఈ హోంగార్డులు వాపోతున్నారు. తమ డ్యూటీలు వేసే హెడ్‌కానిస్టేబుల్ ఏం చెబితే అదే ఫైనలని, తాము ఎలాంటి తప్పు చేయకున్నా.. పనితోనే పనిష్మెంట్ బోనస్ అని వారు చర్చించుకుంటున్నారు. సీపీ రిజర్వ్‌గా ఉన్న ఈ విభాగంలో పనిచేస్తున్న వీరంతా ఇతర ఆఫీసర్లలో ఇళ్లలో పనికి కూడా వెళ్లాలట. అంటే ఇంకా పోలీస్‌శాఖలో ఆర్డర్లీ వ్యవస్థ కొనసాగుతున్నదనే వీరి పరిస్థితిని బట్టి అర్థమవుతోంది. ఈ వ్యవహారమంతా తమ ఆర్ఐ దాకా తెలియకుండా హెడ్‌కానిస్టేబుల్ మేనేజ్ చేస్తున్నదని, పై అధికారులు అడిగినప్పుడల్లా తమను పనుల కోసం పంపుతున్నదని హోంగార్డులు అంటున్నారు. ఇదంతా ఒక ఎత్తు అయితే తాము ఆఫీసుకు వస్తే చెట్ల కిందే ఉండాలట. తమకంటూ ఒక రూమ్ లేదని, కనీసం టాయిలెట్స్ కూడా లేవంటూ వారు బాధపడుతున్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

బండ్లగూడ, మార్చి 10: ముందు వెళ్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొని ఒకరు మృతి చెందిన ఘటన అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ నాగేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం.. కవాడిగూడకు చెందిన రవి (45) తన కుమారుడు విజయ్‌తో కలిసి అంత్యక్రియలకు హాజరై తిరిగి వస్తున్నారు. శివరాంపల్లికి చేరుకోగానే రవి ముందు వెళ్తున్న మరో బైకును ఢీకొట్టాడు. ఈ ఘటనలో రవి కింద పడి తలకు తీవ్ర గాయాలు కాగా.. విజయ్ స్థానిక ఆస్పత్రిలో చేర్పించారు. అక్కడ నుంచి మెరుగైన వైద్యం కోసం ఉస్మానియాకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. విజయ్ ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నారు.

హెల్మెట్ లేకుండా వాహనం నడిపి..

కుత్బుల్లాపూర్, మార్చి10: హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనంపై వెళ్లిన ఓ యువకుడు రోడ్డు ప్రమాదం బారిన పడి మృతి చెందాడు. ఈ ఘటన పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఎస్సై సురేందర్ రెడ్డి వివరాల ప్రకారం.. అస్సోం రాష్ట్రం దేమాజీ జిల్లా నబరీ కచరికి చెందిన ప్రభిత డోలే (28) నగరానికి వలస వచ్చి దేవరయాంజల్ సమీపంలోని ఏడబ్ల్యూఎల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ లో సూపర్‌వైజర్‌గా పని చేస్తూ అందులోనే నివాసం ఉంటున్నాడు. ఈ నెల 2 న సాయంత్రం కంపెనీ నుంచి మల్లన్న కాలనీలో ఉన్న స్నేహితుడిని కలవడానికి వెళ్ళాడు. అదే రోజు రాత్రి సుమారు 9:30 గంటల సమయంలో తన స్నేహితుడి ద్విచక్ర వాహనం తీసుకొని తాను ఉండే రూమ్‌కి బయలుదేరాడు. సాయి గీత ఆశ్రమం వద్ద ద్విచక్ర వాహనం అదుపుతప్పగా కింద పడ్డాడు. దీంతో తలకు తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు, అతని స్నేహితులు హుటాహుటిన వెల్నెస్ వైద్యశాలకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతుడి స్నేహితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

టిప్పర్‌ను ఓవర్ టేక్ చేసి.. స్కూటీని ఢీకొట్టి..

మియాపూర్ మార్చి 10: రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందిన సంఘటన మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం కడపకు చెందిన జహర భాను, అమర్ బాషా చిన్న కుమారుడు ఆర్. రోషన్ (27) మూడు సంవత్సరాలుగా చందానగర్‌లో ఉంటూ సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నాడు. ఆదివారం రాత్రి 11:40లకు రోషన్ బయటికి వెళ్తున్నాన్నని తన రూమ్ మెట్ భార్గవ్‌కు చెప్పి బులెట్ వాహనంపై బయలు దేరాడు. మియాపూర్ వైపు వెళ్తుండగా దీప్తి శ్రీనగర్ కాలనీ కమాన్ ముందు టిప్పర్‌ను ఓవర్ టేక్ చేయబోయి స్కూటీని ఢీ కొట్టాడు. ఈ ప్రమాదంలో కింద పడిపోయిన రోషన్ తలకు తీవ్రగాయాలు కాగా అక్కడికక్కడే మృతి చెందాడు. కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

క్రికెట్ బెట్టింగ్.. పలువురి అరెస్ట్

బంజారాహిల్స్, మార్చి 10: ఆన్‌లైన్ వేదికగా క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న ఓ వెబ్‌సైట్ యాజమాన్యంతో పాటు మరో ఇద్దరిపై జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాలలోకి వెళ్తే.. ఆదివారం రాత్రి దుబాయ్ ఇంటర్నేషనల్ స్టేడియంలో ఛాంపియన్ ట్రోఫీ ఫైనల్ మ్యాచ్ భారత్ న్యూజిలాండ్ మధ్య జరగగా.. కృష్ణానగర్ 'బీ' బ్లాక్ లోని రిలాక్స్ వైన్స్‌లో మణి వేలాశివ (25) తెలుగు 365 డాట్ ఇన్ వెబ్‌సైట్ వేదికగా బెట్టింగ్ పాల్పడ్డాడు. ఈ సమాచారం అందుకున్న పోలీసులు దాడి చేశారు. మొబైల్ యాప్‌లో పలువురు నుంచి నగదు స్వీకరించినట్లు గుర్తించిన పోలీసులు అతడిని అదుపులోకి తీసుకున్నారు. తన స్నేహితుడు శివ ద్వారా బెట్టింగ్ వెబ్‌సైట్ ద్వారా తెలిసిందని మణి చెప్పగా.. తెలుగు 365 డాట్ ఇన్ వెబ్ సైట్ నిర్వాహకులతో పాటు శివ, మణి వేలా శివ మీద గేమింగ్ యాక్ట్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

వెంగళ రావునగర్‌లో..

వెంగళరావునగర్, మార్చి10 : క్రికెట్ బెట్టింగ్‌కు పాల్పడుతున్న ఓ యువకుడిని అరెస్ట్ చేసిన పోలీసులు బెట్టింగ్ యాప్‌పై సైతం కేసు నమోదు చేశారు. ఎస్.ఆర్.నగర్ పోలీసుల కథనం ప్రకారం.. సుభాశ్‌నగర్‌కు చెందిన కె.ఈశ్వర్ (31) శ్యామలకుంట పార్క్ వద్ద ఉన్న ఓ టీ స్టాల్‌లో న్యూజిలాండ్, ఇండియా మధ్య జరిగిన మ్యాచ్‌పై బెట్టింగ్ చేస్తుండగా.. సమాచారం అందుకున్న పశ్చిమ మండలం టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించి అతన్ని పట్టుకున్నారు. యాప్ ద్వారా బెట్టింగ్‌కు పాల్పడినట్లు విచారణలో ఒప్పుకోగా ఈశ్వర్‌తో పాటు బెట్టింగ్ యాప్‌పై ఎస్.ఆర్.నగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

సొంతింటి అమ్మకంతో మహిళ మనస్తాపం..

జవహర్‌నగర్, మార్చి10: ఆర్థిక సమస్యలు తలెత్తడం.. సొంత గృహం అమ్మడంతో మనస్తాపం చెందిన ఓ మహిళ ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధి జయశంకర్ నగర్‌కాలనీలో జరిగింది. ఎస్‌హెచ్‌వో సైదయ్య వివరాల ప్రకారం.. జయశంకర్‌కాలనీకి చెందిన బీరోజ్ వరలక్ష్మి (55), భర్త పుల్లయ్యచారి, ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలతో నివసిస్తుండేవారు. పిల్లలకు వివాహాలు చేయడంతో వారు అప్పుల పాలయ్యారు. రెండు సంవత్సరాల క్రితం సొంతింటిని సైతం అమ్మగా వరలక్ష్మి మనస్తాపం చెందింది. ఈ క్రమంలో ఈ నెల 9న రసాయనాన్ని తాగింది. ఇది గమనించిన కుటుంబ సభ్యులు స్థానికంగా ఉన్న దవాఖానాకు తరలించగా.. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ప్రకటించారు. ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

లీకేజీ ఘటనపై జలమండలి ఎండీ జూమ్ మీటింగ్

సిటీ బ్యూరో, మార్చి10, (నమస్తే తెలంగాణ): మొఘల్ రెస్టారెంట్ వద్ద ఆదివారం రాత్రి జరిగిన 1500 ఎంఎం డయా పీఎస్సీ పంపింగ్ మెయిన్ లీకేజీ ఘటనపై జలమండలి ఎండీ అశోక్ రెడ్డి సోమవారం అధికారులతో జూమ్ మీటింగ్ నిర్వహించారు. ఆపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్, ట్రాన్స్‌మిషన్ అధికారులు సమన్వయంతో, సాధ్యమైనంత త్వరగా పనులు చేపట్టాలని ఆదేశించారు. లీకేజీ కారణంగా నీటి సరఫరాలో అంతరాయం కలిగిన ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా చేయాలని సూచించారు. పనులను సమీక్షించాలని జలమండలి ఈడీకి సూచించగా, ఈడీ మయాంక్ మిట్టల్ మరమ్మతులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

మద్యం మత్తులో భవనం పైకెక్కి..

ఎల్బీనగర్, మార్చి 10: మద్యం మత్తులో ఉన్న ఓ వ్యక్తి నిర్మాణంలో ఉన్న భవనం నుంచి ప్రమాదవశాత్తు కింద పడి మరణించాడు. ఈ ఘటన సరూర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. సరూర్ నగర్ కు చెందిన బొడ్డు కృష్ణ (50) ఆదివారం రాత్రి మద్యం మత్తులో కోదండరాం నగర్‌లో నిర్మాణంలో ఉన్న భవనం ఎక్కాడు. ప్రమాదవశాత్తు అక్కడి నుంచి పడిపోవడంతో తీవ్ర గాయాల పాలయ్యాడు. అక్కడికక్కడే మరణించగా.. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని ఉస్మానియాకు తరలించారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

బీజేపీ నేతకు చెప్పుల దండ

మాయ మాటలు చెప్పి

వివాహితను తీసుకెళ్లిన నాయకుడు

నార్సింగ్ పరిధిలో ఘటన

మణికొండ, మార్చి 10: ప్రేమ పేరుతో నవ వధువుకు మాయమాటలు చెప్పిన బీజేపీ నాయకుడు తనతో తీసుకు వెళ్లిన ఘటన తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటన నార్సింగ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. లంగర్‌హౌస్‌కి చెందిన మౌనికకి అత్తాపూర్‌కి చెందిన శివరామకృష్ణతో ఏడు రోజుల క్రితం వివాహం జరిగింది. అయితే గోల్కొండకు చెందిన గురజాల అరవింద్‌తో మౌనికకు పరిచయం ఉంది. ఈ పరిచయం కాస్తా ప్రేమగా మారింది. అయితే అరవింద్‌కు వివాహమై ఓ పాప ఉంది. ప్రేమ మత్తులో ఉన్న అరవింద్ మౌనికను బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఆరె మైసమ్మ దేవాలయం వద్దకు పిలిచి మాయమాటలు చెప్పి ఆమెను అక్కడి నుంచి తీసుకు వెళ్లిపోయాడు. ప్రజా సంక్షేమం కోసం పనిచేయాల్సిన బీజేపీ నాయకుడు అరవింద్ 7 రోజుల క్రితం వివాహమైన నవవధువును ప్రేమ పేరుతో ఎత్తుకెళ్లిపోవడం స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఇదే విషయమై కుటుంబ సభ్యులు నార్సింగ్ పోలీసులకు సోమవారం ఫిర్యాదు చేశారు. ఇదిలా ఉంటే బీజేపీ నాయకుడి నిర్వాకంపై కాలనీ వాసులు మండి పడ్డారు. అరవింద్ చిత్రపటానికి చెప్పుల దండ వేసి నిరసన వ్యక్తం చేశారు.

హైదర్ గూడలోని సెంట్రల్ పార్క్ హోటల్‌లో జరిగిన శిక్షణలో మాట్లాడుతున్న రాంచందర్

సమాజ మార్పునకు సైకాలజిస్టుల పాత్ర కీలకం

హిమాయత్ నగర్, మార్చి 10: సమాజ మార్పుకు సైకాలజిస్ట్‌ల పాత్ర ఎంతో కీలకమని తెలంగాణ సైకాలజిస్టుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మోతుకూరి రాంచందర్ అన్నారు. సోమవారం హైదర్ గూడలోని సెంట్రల్ పార్క్ హోటల్ లో ట్రైనింగ్ ఆఫ్ ట్రైనర్స్ ఆనే అంశంపై సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో పెరిగిపోతున్న విపరీత ధోరణులకు మానసిక బలహీనతే కారణమని, మానసికంగా దృఢంగా ఉండేలా దిశా నిర్దేశం చేయాల్సిన అవసరం ఉందన్నారు. యువతలో వ్యక్తిత్వ వికాసం, మార్పు, నైపుణ్యాభివృద్ధి అన్న లక్ష్యంతో సైకాలజిస్టులకు శిక్షణ ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర నేతలు డాక్టర్ శ్రీపూజ, జగదీశ్వరరావు, లక్ష్మి, సౌజన్య, శాంతి, సుబ్బారాయుడు, రవి, వేణు గోపాల్, సందీప్ రెడ్డి, వసుంధర, లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు.

విమానానికి తప్పిన ప్రమాదం

శంషాబాద్ రూరల్, మార్చి 10: శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ఓ విమానానికి పెను ప్రమాదం తప్పడంతో అధికారులతో పాటు ప్రయాణికులు ఊపిరిపీల్చుకున్నారు. గోవా నుంచి 150 మంది ప్రయాణికులతో 666ఈ -6973 నంబర్ గల ఇండిగో ఎయిర్ లైన్స్ విమానం శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకుంది. పైలెట్ ఏటీసీ అధికారులను ల్యాండింగ్‌కు అనుమతి కోరగా వెంటనే అనుమతి ఇచ్చారు. అదే సమయంలో శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి విశాఖపట్నం వెళ్తున్న ఇండిగో విమానానికి టేకాఫ్‌కు అనుమతి ఇచ్చారు. రెండు విమానాలు ఒకేసారి దిగే ప్రయత్నం చేయడం.. గోవా నుంచి వచ్చిన విమానాన్ని పైలెట్ పది నిమిషాలు గాల్లో చక్కర్లు కొట్టించి చివరి సురక్షితంగా ల్యాండింగ్ చేశారు. దీంతో ప్రమాదం తప్పడంతో ప్రయాణికులు, అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర
ఎక్ పరివార్ ఎక్ బ్యాంక్

అసెట్ రికవరీ బ్రాంచి
జనిమంగళ్, 4వ అంతస్తు, ముంబాయి సమాచార్ మార్గ్, ఫోర్ట్, ముంబాయి-400 023

AB59/Possession Notice/HL/2024-25/ తేది:05.03.2025

స్వాధీనతా ప్రకటన (రూల్ 8(1) (స్థిరాస్తుల కొరకు)

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర యొక్క అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) మరియు 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి రుణగ్రహీత(లు) **శ్రీ శ్రీనివాసులు సూదుల మరియు గ్యారంటార్ (లు) శ్రీ బాబు సింగ్** వారికి సెక్షన్ 13(2) క్రింద **26-11-2024 తేదినాటి డిమాండ్ నోటీసు** జారీ చేసి సదరు నోటీసులో తెలిపిన మొత్తం **రూ. 68,28,449.00 (అరవై ఎనిమిది లక్షల ఇరవై ఎనిమిది వేల నాలుగు వందల నలభై తొమ్మిది రూపాయలు మాత్రమే) ప్లస్** దానిపై లెక్కింపని **వడ్డీ** మరియు కాంట్రాక్చువల్ రేట్ వంతున వడ్డీ మరియు అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, అయిన/కాబోయే చార్జీలతో సహా తిరిగి చెల్లించవలసిందిగా కోరుతున్నారు.

రుణగ్రహీతలు **శ్రీ శ్రీనివాసులు సూదుల** మరియు గ్యారంటార్ (లు) **శ్రీ బాబు సింగ్** సదరు బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం కావడంచేత సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యొక్క రూల్ 8తో చదువబడే చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర అధీకృత అధికారి దిగువ వివరించబడిన ఆస్తిని **05-03-2025**న స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీతలు, హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా నోటీసు ఇవ్వడమైనది.

సదరు ఆస్తితో ఏవిధమైన లావాదేవి నిర్వహించరాదని మరియు సదరు ఆస్తితో నిర్వహించబడు ఏవేని లావాదేవీలు పైన తెలిపిన సదరు మొత్తం కొరకు **బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర** యొక్క చార్జ్‌కు లోబడి ఉంటాయని ప్రత్యేకించి రుణగ్రహీత, గ్యారంటార్‌ను మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకునేందుకు లభించే సమయానికి సంబంధించి సదరు చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ 8లోని నిబంధనలను గమనించాల్సిందిగా రుణగ్రహీతను కోరడమైనది.

ఆస్తి వివరణ: కూకట్‌పల్లి గ్రామం, GHMC కూకట్‌పల్లి సర్కిల్, కూకట్‌పల్లి మండలం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా (గతంలో బాలానగర్ మండలం, రంగారెడ్డి జిల్లా) వద్ద గల, సర్వే నెం. 320 మరియు 321లో ప్లాట్ నెం.74పై నెం.4-32-775/2/74 (పాతది 4-32-775/75 పార్ట్) కలిగిన ఇంటిపై నిర్మించబడిన బాలాజి పెరల్ ఐదవ అంతస్తులో, ఫ్లాట్ నెం. 502 న్యాయోచిత తనఖా. తెలంగాణ-500072, హైదరాబాద్, 41 చ.గజాల భూమి అవిభాజ్య వాటాతో సహా బిల్టప్ ఏరియా 1114 చ.అ. (కామన్ ఏరియా మరియు కార్ పార్కింగ్‌తో సహా), సదరు ఫ్లాట్ **సరిహద్దులు: ఉత్తరం:** ఖాళీ, **దక్షిణం:** ఫ్లాట్ నెం.501, **తూర్పు:** కారిడార్ మరియు లిఫ్ట్, **పడమర:** ఖాళీ.

CERSAI ID: 200056505329

ప్రదేశం: హైదరాబాద్, తేది: 05-03-2025. సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WATER PROOFING

★శ్రీ సాయి భవానీ వాటర్ ప్రూఫింగ్: సీలింగ్, సైడ్‌వాల్స్, టెర్రస్, సీలింగ్, వాటర్ ట్యాంక్, సంపు, బాత్‌రూమ్స్, ఎటువంటి లీకేజైనా 10 సంవత్సరాల వారంటీతో చేయబడును. 9948270898. NT-329018

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-329213

★మీ బంగారం మణప్పురం, ముత్తూట్, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. 9160077916 స్పాట్ క్యాష్. NT-330701

OLD AGE HOME

★వృద్ధులు, NRI's విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి. దీర్ఘకాలిక మంచాన ఉన్న వారికి 24/7 మెడికల్ సర్వీసెస్, ఉప్పల్ & ECIL - కీసర రోడ్, వీర్యాల్ 'X' రోడ్, భోజన వసతితో. సంప్ర: 7981467036, 9391039990, 9949520296. NT-329871

TOURS & TRAVELS

★09/03/25: 8 జ్యోతిర్లింగాలు, 4 ద్వారకలు, సముద్రంలో శివలింగాలు (గుజరాత్); షిర్డీ: 14రో, 23యా; *07/04: రామేశ్వరం, కన్యాకుమారి, అరుణాచలం 23యా, 10రో; *21/05 పూరి, కోణార్క్, గిరిజాదేవి 8రో, 11యా. భాస్కరరావు, Ph: 9848486847. NT-327495

TRAINING

★ఫోటోషాప్ ఉపయోగించి ఆల్బం డిజైన్ చేయడం నేర్చుకోండి. మీ ఇంటి వద్దనే ఉంటూ నెలకు 50 వేల నుండి లక్ష వరకు సంపాదించే వెడ్డింగ్ ఆల్బం డిజైనింగ్‌ను ఉపాధిగా చేసుకోండి. Ph: 9010292255. NT-329852

RENTAL

★Luxurious 2550 Sft. 3BHK Fully Furnished Flat for Rent @ Rd.No. 36, Near Metro Piller 1679, Jubilee Hills, 4 A/Cs, 4 Geysers, 2 Car Parkings. Ph: 9246157358, 9908768148. NT-330582

PLOT FOR SALE

★ORR Exit No: 10, నాగోల్, పసుమాముల, తారామతిపేట్‌కు దగ్గరలో HMDA, RERA Approved Plots గజం: 12,900/- మాత్రమే. బ్యాంక్ లోన్ సదుపాయం కలదు. Ph: 9392164556. NT-330575

★శ్రీశైలం హైవే ఫ్యూచర్ సిటీ, ఫాస్ట్‌గా డెవలప్‌మెంట్ చెందుతున్న హైవే దగ్గర 8 లక్షలకే 200 గజాల ప్లాట్. సంప్ర॥ 9396882299. NT-329051

★శ్రీశైలం హైవే 4th సిటీ, ఫ్యూచర్ సిటీ, మహేశ్వరంలో రూ. 5,000/-లకే గజం ఫాంల్యాండ్... ఇప్పుడు అతి చిన్న పెట్టుబడి, రేపు ఊహించని రాబడి... Cont: 8008091512. NT-337316

CHANGE OF NAME

★I, KARAVADI ARUNA KUMARI, W/o. Venkata Prasad Karavadi, R/o. H.No. 16-2-739/43, 8/A, Brahmananda Nagar, Malakpet Colony, Hyd-36, T.G. That My Name has been Recorded as K.DEVI, now I have Changed My Name as KARAVADI ARUNA KUMARI for all purposes. NT-329222

★I, PRAVEENA MOSALI, W/o. Randeep Mosali, R/o. Flat No. 002, A.K.Residency, Vimala Devi Nagar, Malkajgiri-47, TG. Changed My Name SHAKELLI NAGA PRAVEENA (Before Marriage) to PRAVEENA MOSALI (After Marriage). NT-00075

★I, VECHA GIRI, S/o. Veccha Ramu, R/o. H.No. 1-5-997, Maruthi Nagar, Chaitanyapuri, R.R. Dist-500 060. Changed My Name as *"VECCHA GIRI"*. NT-331023

★I, VECHA RAMU, S/o. Veccha Lakshmi Narayana, R/o. H.No. 1-5-997, Maruthi Nagar, Chaitanyapuri, R.R. Dist- 500 060. Changed My Name as *"VECCHA RAMU*. NT-Par

LOST

★I, YAMINI GOVARDHANI GUJJARU, Plot No. 712, Flat No. 101, Gokul Plots, Hafeezpet, Serilingam pally, Hyd-500 049, TG., have Lost My Original Passport No. (R7884154), while House shifting. If found anyone, pls. Call: 7506828968. NT-329872

LOST

★I, MUNAGALA SASI DEVI, W/o. Late Munagala Venkata Rao, R/o. Flat No. 501, D-Block, Sri Mahalakshmi Residency, Golden Heights Colony, Upparpally, Rajendranagar, R.R. Dist, TG-48, has Lost the Link Document of Sale Deed Doct. No. 15099/2003, while travelling from My House to Mehdipatnam in Auto. If anyone finds it, pls. Contact: 9320001681. NT-329223

★I, SABBANI MAMATHA, R/o. H.No. 3-882, Road No. 46, KTR Colony, Ayappa Society, Madhapur, Hyderabad-500 081, Telangana. That I have Lost My Daughter (Minor) MAHESHUNI VAISHNAVI Passport bearing No: N4210713 is Lost on the way while shifting My House from Madhapur to Borabanda on 02-02-2025. If anyone found, please Contact: 8500907246. NT-330711

★I, SABBANI MAMATHA, D/o. Sabbani Laxmipathi, R/o. H.No. 3-882, Road No. 46, KTR Colony, Ayappa Society, Madhapur, Hyderabad-500 081, Telangana. Lost My Passport bearing No: N2111733 is Lost on the way while shifting My House from Madhapur to Borabanda on 02-02-2025. If anyone found, please Contact: 9390047246. NT-330711

★I, PARIMI RAJESWARA VARA PRASAD, S/o. Parimi Srinivasa Rao, R/o. Flat No. 103, MIG Block 02, Chitrapuri Colony, Manikonda Jagir, Gandipet (M), R.R. Dist-89, T.S, has Lost My Original Passport No: M5298958, while travelling from Manikonda Jagir to Narsingi Circle. If anyone found, pls. Cont: 9985222755. NT-329223

★I, K.VENKTESWARA RAO, S/o. K.Nageswara Rao, R/o. Flat No. 407, Concrete Melody